31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శుక్రవారం 03 జులై 2026 పేజీలు : 8

## కేజీబీవిని సందర్శించిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి, నిర్మల్ జూలై 02 :** కేవలం పుస్తకాల్లోని పాఠాలను నేర్చుకోవడం మాత్రమే కాకుండా, వాటిని సమాజంలో జరుగుతున్న పరిణామాలతో అనుసంధానం చేసుకుంటూ విద్యను అభ్యసించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా విద్యార్థులకు సూచించారు. గురువారం సోన్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, వసతి, ఆహారం, పరిశుభ్రత వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా పాఠశాలలోని తరగతి గదులను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. అనంతరం వంటశాల, సరుకుల నిల్వ గది, భోజనశాలను తనిఖీ చేసి అక్కడి పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులకు

-2లో

### కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయింపునకు

## 8 నెలలుగా కృషి చేస్తున్నా

**-ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల జూలై 2 :** కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయింపుకు 8 నెలలుగా కృషి చేస్తున్నానని, గురువారం జరిగే క్యాబినెట్ సమావేశంలో స్థల కేటాయింపుపై ప్రకటన వస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. మోతే రోడ్డు జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం గత 8 నెలలుగా కృషి చేస్తున్నానని, కొంత ఆలస్యం కావడం వాస్తవమేనని, కొందరు ఇష్టారీతిన మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. గత ప్రభుత్వంలో పండ్ల మార్కెట్‌కు వాలంతరి భూమి కేటాయించినప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం ఉన్నా స్థలం కేటాయింపు ఆలస్యమైందని, వాలంతరి స్వతంత్ర సంస్థ అని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సహజ వ్యవసాయంపై దృష్టి సారించడంతో కేంద్రీయ విద్యాలయానికి కొంత స్థలం కేటాయింపులో ఆలస్యమైందని, వాలంతరిలో శాస్త్రవేత్తలకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. కేంద్రీయ విద్యాలయంతో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు కూడా తక్కువ స్థలం కేటాయించారని, గురువారం క్యాబినెట్‌లో కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయింపు అవుతుందని స్పష్టం చేశారు. కేంద్రీయ విద్యాలయం డిప్యూటీ డైరెక్టర్, జిల్లా విద్యాధికారి, కలెక్టర్, కరీంనగర్ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ వచ్చి పాత ఎస్పీ కార్యాలయంలో తాత్కాలిక నిర్వహణకు ఆమోదం తెలిపారని, చల్గల్‌లో 5 ఎకరాల భూమికి కలెక్టర్ ముందస్తు స్వాధీనం ఇచ్చారన్నారు. పూర్తిస్థాయి కేటాయింపులకు క్యాబినెట్ ఆమోదం కావాలని, మంత్రి కూడా క్యాబినెట్‌లో ఆమోదం కోసం ప్రయత్నిస్తానని చెప్పారన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ కృషి చేస్తున్నారని, చల్గల్‌లో 7 ఎకరాల క్రీడా సముదాయం, కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాల 50 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం కేటాయించామని తెలిపారు. మంత్రులు, ఎంపీతో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని, చల్గల్ వాలంతరిలో వ్యవసాయ అభివృద్ధికి కేంద్ర నిధుల కోసం ఎంపీ సహకారం అవసరమని కోరారు. డిసిసి అధ్యక్షులు గాజెంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, టిపిసిసి కార్యదర్శి బండ శంకర్, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ముజీబ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, కొత్త మోహన్, అడువల లక్ష్మణ్, పిప్పరి అనిత, మైనార్టీ నాయకులు చాంద్ పాషా, రేపల్లె హరికృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దూమల రాజ్ కుమార్, జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్, కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు, క్యాదాసు నవీన్, ప్రశాంత్ రావు, మల్లేశం గౌడ్, నలువల సురేష్, రాజు, యూత్ నాయకులు కత్రోజ్ గిరి, శరత్ రావు, ముకేష్ ఖన్నా, సాయి పాల్గొన్నారు.



### విద్యా విప్లవానికి

## సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం

- జగిత్యాల కేంద్రీయ విద్యాలయానికి ఐదు ఎకరాల భూమి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 2 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తూ గురువారం రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. ఈ విద్యాలయం ఏర్పాటు ద్వారా జిల్లా విద్యార్థులకు సీబీఎస్ఈ విధానంలో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని, ముఖ్యంగా ఉద్యోగుల, గ్రామీణ ప్రాంతాల, ఆర్థికంగా వెనుకబడ్డ కుటుంబాలపిల్లలకు మెరుగైన విద్యా అవకాశాలు విస్తరించనునాయని తెలిపారు. జిల్లా విద్యా ప్రగతికి అలాగే పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, జాతీయ స్థాయి అవకాశాలకు విద్యార్థులను మరింత సన్నద్ధం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయానికి భూమి కేటాయింపుపై రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం జగిత్యాల ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షను నెరవేర్చిందన్నారు. విద్యాభివృద్ధిని రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభంగా భావిస్తూ దూరదృష్టితో నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన

-2లో

### హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు

## నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

**-కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల / మెట్‌పల్లి, జూలై 2:** హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మెట్పల్లి అర్బన్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సెంటర్ తో పాటు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట వద్ద నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం, ప్రహరీ, రహదారి వంటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు చేరేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. అనంతరం మెట్పల్లి పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు

-2లో

## ఎస్ఐఆర్‌లో అర్హుల ఓట్లు తొలగకుండా చూడాలి

**-బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి, బీర్ పూర్, జూలై 2:** ఎస్ఐఆర్ లో అర్హుల ఓట్లు తొలగకుండా చూడాలని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. బీర్ పూర్ మండలంలోని నర్సింహులపల్లె కృష్ణ యాదవ సంఘ భవనంలో బుధవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్.ఐ.ఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించగా బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎస్ఐఆర్ లో అర్హుల ఓట్లు తొలగకుండా చూడాలని, ఎస్ఐఆర్ కార్యక్రమం పట్ల కార్యకర్తలు ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీర్పూర్‌కు జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారని, ఉమ్మడి సారంగాపూర్‌కు రెండు కళాశాలలు మంజూరు చేశామన్నారు. కలమడుగు- కమ్మునూరు వంతెన నిర్మాణం వల్ల జగిత్యాలకు ఉత్తర ద్వారం తెరుచుకుందన్నారు. గతంలో రోళ్లవాగు తెగి మత్స్యకారులు, రైతులు నష్టపోతే తాను బీర్పూర్ కేంద్రంలో ఉద్యమం చేసి నీళ్లు విడుదల చేయించానన్నారు. గంగ పుత్రులు ఆరేళ్లుగా ఉపాధి కోల్పోతున్నారని, గేట్లు పెడతామంటే అడ్డుకున్నారని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు లేవని, ఇప్పుడు కరెంటు పోతుందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రైతు బీమా, రైతు కూలీలకు వెయ్యి రూపాయలు వంటి

-2లో

## ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా సుడిది రాజేందర్ నియామకం

**-సీనియర్ కాంగ్రెస్ నాయకుడికి దక్కిన అధ్యక్ష పదవి**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూలై 02 :** ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సుడిది రాజేందర్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిస్ఠానం నియమించింది. ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామానికి చెందిన రాజేందర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా కొనసాగుతూ వివిధ పదవులను పొందారు.మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా,ఎస్ సి సెల్ మండల అధ్యక్షునిగా, మాజీ ఎంపీటీసీ గా, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కొనసాగుతున్న రాజేందర్ గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో అంకితభావం కలిగిన నాయకుడిగా పనిచేస్తున్నాడు.ఆయన విధేయతను గుర్తించిన జిల్లా,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రాజేందర్ ను నియమించింది.తన పై నమ్మకంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానా నికి రాజేందర్ ధన్యవాదాలు తెలిపారు.తన ఎన్నికకు సహకరించి న మండల,జిల్లా,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## లబ్ధిదారుల ఇంటికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 2 :** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవలందిస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు, జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లో లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యం, ప్రమాదాలు, అత్యవసర వైద్య అవసరాల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి ఇంటి వద్దకే అందజేసి, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ప్రతి కష్ట సమయంలో ప్రజలకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు భరోసా కల్పించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజా సేవే పరమావధిగా ముందుకు సాగుతున్నామన్నారు.

## 9న పెద్దపల్లికి రానున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్, జూలై 2 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు, కమిషన్ సభ్యులు ఈనెల 9న పెద్దపెల్లి జిల్లాకు రానున్నారు.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రేణి కుంట్ల ప్రవీణ్, కుష్రం నీలాదేవి, రాంబాబు నాయక్, జిల్లా శంకర్ తోపాటు, పలువురు అధికారులు పాల్గొననున్నారు.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు వస్తున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కమిషన్, సభ్యుల దృష్టికి జిల్లాలో దళితులపై జరుగుతున్న అమానుష అంటరానితనం కుల వివక్ష, పోలీసు,ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం విషయంలో కమిషన్ దృష్టికి తీసుకురావలసిందిగా సీనియర్ జర్నలిస్టు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ బొంకూరిమధు పలు దళిత సంఘాలను కోరారు,పెద్దపల్లి జిల్లాలోని దళితులు దళిత సంఘాల నాయకులు, ప్రధానంగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం,ఇతర కుల సంఘాల నాయకులు, జిల్లాలో దళిత వర్గాలపై జరుగుతున్న కుల వివక్ష అంటరానితనం పోలీసుల నిర్లక్ష్య వైఖరి ప్రభుత్వ అధికారుల ఉదాసీనతతోపాటు ఆయా గ్రామాల లో దళిత వర్గాలపై ఆధిపత్య కులాల పెత్తనం కులవివక్ష విషయంలో లిఖిత పూర్వకంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల దృష్టికి తీసుకురావలసిందిగా విజ్ఞప్తి చేశారు,

# కేజీబీవిని సందర్శించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి...**పలు సూచనలు చేశారు. మెస్ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ నాణ్యమైన కూరగాయలు, ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని, వంటశాలలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు, స్టాక్ రిజిస్టర్‌ను క్రమం తప్పకుండా నవీకరించాలని సూచించారు. అనంతరం పదో తరగతి గదికి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. వారి జవాబు పత్రాలను పరిశీలించి, గణితం, భౌతిక శాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరీక్షించారు. కొంతమంది విద్యార్థులను బోర్డుపై లెక్కలు చేయించి, సమస్యల పరిష్కార విధానాన్ని వివరింపజేశారు. శాస్త్రవేత్తల కృషి, విజ్ఞాన శాస్త్రం సమాజ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్ర గురించి వివరించి, పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమకాలీన సామాజిక, శాస్త్రీయ, సాంకేతిక అంశాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నలు అడిగే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రతిరోజూ వార్తాపత్రికలు చదవడం, పుస్తక పఠనం చేయడం ద్వారా విజ్ఞానాన్ని విస్తరించుకోవాలని కలెక్టర్ సూచించారు. సృజనాత్మకత, ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉన్నత లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని తెలిపారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, వసతి, భోజన సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ప్రత్యేక అధికారి సుధాకర్, తహసీల్దార్ సంతోష్, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు

## విద్యా విప్లవానికి
# సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి...** హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.విద్య అందరికీ అందుబాటులోకి వస్తేనే సమానత్వ తెలంగాణ సాకార మవుతుందనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం అంబేద్కర్ ఆశయాల సాకార దిశగా జరుగుతున్నట్లు పేర్కొన్నారు.విద్యా రంగానికి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న అత్యున్నత ప్రాధాన్యతకు ఇది నిదర్శనమని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యనే సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధంగా భావిస్తూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు తెలంగాణ భవిష్యత్ తరాలకు బలమైన పునాది కాగలవని తెలిపారు.విద్య ద్వారాపేదరికం వివక్ష, వెనుకబాటుతనాన్ని అధిగమించవచ్చని డా.బి ఆర్ అంబేద్కర్ బోధించిన స్ఫూర్తి తో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, గురుకుల విద్యా సంస్థల అభివృద్ధి, నాణ్యమైన మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని వివరించారు.

## హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు
# నాణ్యతతో...

**మొదటి పేజీ తరువాయి.....** కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు కల్పించాలని సూచించారు. నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి, కోరుట్ల ఆర్డీఓలు నరసింహారావు, జీవాకర్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుజాత, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో అర్హుల ఓట్లు తొలగకుండా చూడాలి

**మొదటి పేజీ తరువాయి...** హామీలు మాయమ య్యాయని ఆరోపించారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చినా కొత్త బస్సులు పెంచలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, నాయకులు తాటిపర్తి సి.కె. రెడ్డి, ముక్క శంకర్, కొలుముల రమణ, మసర్తి రమేష్, సుభాష్ యాదవ్, జితేందర్ యాదవ్, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో
# జిల్లాను అగ్ర భాగాన నిలపాలి

**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట జూలై 02 :** జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్ర బాగానా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.ఎంజేలాఅల్ఫ్రేడ్ పేర్కొన్నారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.ఎంజేలాఅల్ఫ్రేడ్ వేములవాడ లోని బస్తీ దవాకాన, పాలియేటి వు కేర్, ఆయుష మాన ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అక్కడి సిబ్బంది కి తగిన సూచనలు చేశారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వైద్యాధికారుల తో జరిపిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు మొదటి త్రై మాసికం లోనే చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే చికిత్స తీసుకునేలా ప్రోత్సహించాలని,



రక్త హీనత వున్న గర్భిణీ లను గుర్తించి ఐరన్ మాత్రలను వాడించాలని, జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ గర్భిణీ ల సమావేశంలో సాదారణ ప్రసవాల పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవశీ వల్ల కలిగే ప్రయోజనాలపైన అవగాహన కలిపించా లని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇచ్చే మందులను ఉపయోగించుకునేలా చూ డాలని ఆయన పేర్కొన్నారు. అసంక్ర మిత వ్యాధుల నివారణలో భాగం గా 30 సంవత్సరాలు పై బడిన వారందరిని రక్తపోటు,డయబెటిస్ వ్యాదుల పైన స్క్రీనింగ్ చేసి గుర్తించిన వారికి చికిత్స అందించాలని పేర్కొన్నారు.మానసిక ఆ రోగ్యం కార్యక్రమంలో భాగంగా ఉప కేం ద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి, జిల్లా జనరల్ హాస్పిటల్ లోని సైకియాట్రిస్ట్ డాక్టర్ వద్దకు రిఫర్ చేయాలని పేర్కొన్నారు.సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము లో పుట్టిన శిశు వులందరికి సంపూర్ణ టీకాలను అం దించాలని, కీటక జనిత వ్యాధుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి నివారణ చర్యల ను చేపట్టాలని, క్షయవ్యాధి నివారణ లో భాగం గా అనుమానితులందరికి తెమడ పరీక్షలు చేయించాలని, ఒకవేళ పాజిట ివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స అం ధించాలని ఆయన తెలిపారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్స్, సబ్ యూనిట్ అధి కారులతో కాలానుగు ణంగా వ్యాధుల నివారణలో తీసుకోవా ల్సిన నివారణ చర్యల గురించి తెలిపారు.

# పుష్కరాల వరకైనా కోటేశుని గాలిగోపురం పూర్తయ్యేనా?

### -రెండేళ్లుగా నిలిచిన పనులు

**చురకలు విలేఖరి,వెల్గటూర్, జులై 2.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరితీరం లోని శ్రీ కోటేశ్వరస్వామి ఆలయ గాలిగోపురం నిర్మాణం కోసం మూడేళ్ల క్రితం పనులు ప్రారంభించి కేవలం బెడ్ లేవల్ వరకు మాత్రమే నిర్మించి వదిలేశారు. పనులు నిలిచి రెండేళ్లు గడిచినా గాలిగోపురం నిర్మాణం పనుల గురించి పట్టించుకోవడం లేదు. ఏ నిధుల నుండి బెడ్ లేవల్ వరకు గాలిగోపురం పనులు చేపట్టారో తెలియదుగాని,గత ప్రభుత్వంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హయాంలో



మెఘా కంపెనీ ఈ నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు తెలిపారు.కొప్పుల మంత్రిగా ఉన్నసమయంలో ఆలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ స్థపతి ద్వారా ప్లాన్ తయారు చేశారు.అందులో భాగంగానే ఈ గాలిగోపురం పనులు చేపట్టారా,లేక వేరేనా తెలియదు. ఉన్నట్టుండి మెఘా కంపెనీ పనులు నిలిపివేయడం ఎందుకు జరిగిందో తెలియని పరిస్థితి.ఇంతలో ప్రభుత్వం మారడం ఆతర్వాత ఈపని ఇప్పటివరకు పునః ప్రారంభం కాలేదు.ప్రస్తుతం కోటిలింగాల గోదావరితీరంలో 2027 లో జరుగబోయే పుష్కరాల ఏర్పాట్లకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిధులు కేటాయించి అన్ని రకాల సౌఖర్యాలు కల్పిస్తామని చెప్పడంతో నిలిచిపోయిన గాలిగోపురం పనులు కూడా ప్రారంభిస్తారని తెలుస్తుంది.అదేవిదంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టవలసి ఉంది. కేవలం పుష్కరాల సమయం ఏడాది మాత్రమే ఉండడంతో అప్పటివరకు పూర్తిస్తాయిలో పనులు జరుగుతాయో లేదో నన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.దీన్ని దృష్టిలో పెట్టుకొని పుష్కరాల వరకు గాలిగోపురంతోపాటు ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

# రైతులకు ఉత్పత్తిదారుల సంస్థలపై అవగాహన

**చురకలు విలేకరి, కోడిమ్యాల, జూలై 2 :** సహకార వారోత్సవాల సందర్భంగా గురువారం కోడిమ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్యాక్స్ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎఫ్‌పిఓ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా డొమైన్ నిపుణుడు డాక్టర్ ఎస్.కె. మునీర్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా లభించే వ్యాపార అవకాశాలు, మార్కెట్ అనుసంధానం, మార్కెట్ లింకేజీ వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. నిపుణులు రైతులతో




ప్రత్యక్షంగా చర్చించి నాణ్యమైన ఉత్పత్తి, విలువ ఆధారిత వ్యవసాయం, సమిష్టి మార్కెటింగ్ ద్వారా అధిక ఆదాయం సాధించే మార్గాలను వివరించారు. ఎఫ్‌పిఓలో 2000 రూపాయలతో సభ్యత్వం చేరిన రైతులకు అనేక లాభాలు ఉన్నాయని, రైతు చెల్లించే 2000 రూపాయలకు మరో 2000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం గ్రాంటు రూపంలో అందజేస్తుందని తెలిపారు. 750 మంది సభ్యులుగా చేరి ఒక్కొక్కరు 2000 రూపాయలు చొప్పున 15 లక్షలు చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం మరో 15 లక్షలు గ్రాంటు ఇస్తుందన్నారు. ఈ నిధిని వ్యవసాయ సంబంధిత వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టి వచ్చే లాభాలను సభ్యులకు వాటా ప్రకారం పంపిణీ చేస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్‌పిఓలో చేరి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజ నర్సింగరావు, మాజీ చైర్మన్ జి. మల్లికార్జున్ రెడ్డి, డైరెక్టర్లు, సర్పంచ్లు, మాజీ వైస్ ఎంపీపీ పి. ప్రసాద్,మాజీ జడ్పిటిసి నారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**చురకలు విలేకరి, రాయికల్, జూలై 2 :** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న అమృత్ 2.0అభివృద్ధి పనులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్, చిల్డ్రన్స్ పార్కును సందర్శించి అక్కడ జరుగు తున్న పనుల పురోగతిని సమీక్షించారు. పార్కు అభివృద్ధి పనులు నిర్దేశిత వేగంతో కొనసాగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, పనులు ఆలస్యం చేసిన సంబంధిత కాంట్రాక్టర్కు వెంటనే నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ న్ను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రాయికల్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పట్టణంలో కొనసాగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు తెలుసుకుని



సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రజలు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలులో వైద్య శిబిరం

**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 2 :** టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం సబ్ జైలులో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జైలర్ ముగిలేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, కఫంలో రక్తం పడడం, ఛాతిలో పట్టేసినట్టు ఉండడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని సూచించారు. సబ్ జైలులో



ఉన్న 45 మంది ఖైదీలకు డిజిటల్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి, క్షయ పరీక్ష కోసం రెండు కఫం నమూనాలు సేకరించారు.క్షయ వ్యాధి గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సతీష్, డాక్టర్ సురేందర్, జైలర్ ముగిలేష్, రేడియోగ్రాఫర్ వికాస్, ఎస్.టి.ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరిపల్లెలో వ్యవసాయ క్షేత్ర సందర్శన,రైతులకు అవగాహన



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జులై 2 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లిలో పత్తి, వరి, నర్సరీ లను టి ఆర్ వీ కె కోఆర్డినేటర్ డా. ఎ. విజయ్ భాస్కర్ గురువారం క్షేత్ర స్థాయి సందర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా రైతులకుఆయా పంటలలో అనుసరించాల్సిన సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి గమనించబడగా,వాటి నివారణకు ఏసిఫేట్ 1.5 గ్రా, మోనోక్రోటోఫాస్, క్లోరోపైరిఫాస్ 2.0ఏంఎల్ మందులను వేప నూనె 5ఏం ఎల్ తో 1లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.వరినాట్లువేసేటప్పుడు కాలిబాటల నిర్వహణతో పాటు, ముదిరిన మొక్కలపై భాగాన్ని కత్తిరించడం ద్వారా మంచి పెరుగుదల, చీడ పీడల నియంత్రణ చేపట్టవచ్చని వివరించారు.వర్షాలు పడడంతో ఆరుతడిపంటలు విత్తాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంఏఓ సాయి కిరణ్,ఏ ఈ ఓ రవళి రైతులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను మండల విద్యాధికారి బండారు మధు,తహశీల్దార్ వరప్రసాద్ , ఎంపీడీవో గణేష్ లు కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వాదాలు అందించారు. ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని మండల విద్యాధికారి బండారి మధు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాస శ్రావణ్, ఉప సర్పంచ్ సతీష్ యాదవ్,ఏ ఏ పీ సి చైర్మన్ బోడ భాగ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుర్రాల విజయలక్ష్మి,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భూపతి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, నరేష్, మౌనిక, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పనులు వేగవంతముగా పూర్తి చేయాలి

### -ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (02) :** అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీవో సిహెచ్ గణేష్ అన్నారు.గురువారం మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల మంజూరైన సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు, స్కూల్ టాయిలెట్స్ , అంగన్వాడీ భవనముల పనులను పరిశీలించారు. పనులలో నాణ్యత పరిణామాలను పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా పనులలో జాప్యం జరుగకుండా చూడాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మధు, సర్పంచ్ బాస శ్రావణ్, ఉప సర్పంచ్ ముక్కెర సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్,కాంట్రాక్టర్ల బకాయిలు చెల్లిస్తున్నాం

**-4వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల**
**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, జూలై 2 :** గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్, కాంట్రాక్టర్లు చేసిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.గురువారం రాయికల్ మండలంలోని సింగారావు పేట గ్రామంలో 12 లక్షల నిధులతో అంగన్వాడీ నూతన భవనం,10 లక్షలతో మహిళా సమాఖ్య భవనం,10 లక్షల తో సీసీ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.గ్రామానికి చెందిన మారంపల్లి మహేష్ ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శు భాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తం గా మూడు ఎకరాల లోపు రైతులకు 4వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల అయ్యా యన్నారు.సన్న బియ్యం ,200యూనిట్ల కరెంట్,మహిళ సమాఖ్య భవనాలు, గ్రామాల అభివృద్ధి ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సోలార్ యూనిట్లు, అంగన్వాడీ పిల్లలకు యూనిఫారంలు,విద్యార్థులకు అల్పాహారం ఇలా అనేక గొప్ప కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ బర్కాం జయకృష్ణ మూర్తి, ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,ఉప సర్పంచ్ గంగాధర్,మండల పంచాయతీ అధికారి సుష్మ,ఏఈ ప్రసాద్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్, నాయకులు రమణ రావు,గాజర్ల రవి గౌడ్,సురేందర్ నాయక్,రవీందర్ రావు ,కోల శ్రీనివాస్, మహేందర్,గన్నె రాజి రెడ్డి,రమేష్, మండల సర్పంచులు, మహిళలు, నాయకులు,యువత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన కర్షకులు...!

**-సైడ్ వాల్ నిర్మాణంతో ఆయకట్టు ఎడారే**
**-జగిత్యాల జిల్లాకు సాగు నీటి కష్టాలు**
**- సదర్ మార్టు వద్ద వాల్ నిర్మాణంతో గంగనాలకు గడ్డకాలం**
**- అధికారులను నిలదీసిన గంగనాల అయకట్టు రైతులు**
**- సదర్ మార్ట్ బ్యారేజ్ అధికారులకు వినతి పత్రం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (02) :** సాగునీటికోసం గోదావరి నదిపై వాల్ ఏర్పాటు చేస్తే సహించేది లేదని కర్షకులు కదం తొక్కి అధికారు లను నిలదీశారు.వారు నిర్మాణం చేపడితే జగిత్యాల జిల్లాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే పనులను ఆపాలని కోరుతూ అధికారు లకు వినతి పత్రం ఇచ్చి వేడుకున్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం లో గోదవరి నది పైన గంగనాల అయకట్టు కు నిరు రాకుండా సదర్ మాట్ బ్యారేజీ క్రీంద పోరుమత్తడి సెడ్ వాలు ఎర్పాటు చేసెందుకు అనుమతులు ఇచ్చారని కోరుతూ గురువారం గంగనాల అయ కట్టు క్రింద ఉన్న వేములకుర్తి, యామపుర్,ఫకిర్ కోండాపుర్, మల్లపుర్ మండలం నడికుట,మెగిలిపెట్, ఓబులాపుర్,సంఘెం శ్రీరాంపుర్, దామరాస్ పెల్లి, వాల్గొండ గ్రామలకు చెందిన రైతులు వేములకుర్తి గ్రామంలో సమావేశం నిర్వహించు కున్నారు. గంగనాల కు వచ్చె నీటీ పాయలో అడ్డుకట్ట నిర్మాణం అపాలని పనులు జరిగే ప్రదేశానికి వెళ్లి పెద్ద ఎత్తున నిరసన చేపట్టాలని రైతులు సంఘటితమగుతున్న క్రమంలో విషయం సదర్మార్ట్ బ్యారేజ్ అధికారులకు తెలుపగా గ్రామానికి వచ్చి విషయం వివరిస్తామని అధికారులు సూచించారు.

**అదికారులను నిలదిసిన రైతులు...**

నిర్మల్ జిల్లా పోన్ కల్ జగిత్యాల జిల్లా ములరాంపుర్ గ్రాణల మధ్య నిర్మాణం చేసిన సదరు మాటు బ్యారేజ్ రెండు జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తు ఉపయోగపడాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో 1959 లో నిర్మాణం చేసిన గంగనాల అయకట్టు రైతులకు అడ్డు గోడ ( సైడ్ వాల్) నిర్మాణంతో మీరు రాక ఈప్రాంత రైతులకు తీవ్రఅన్యాయం జరుగు తుందని అడ్డుగోడ నిర్మాణం జరిగితే 6 వేల ఎకరాలకు నీరు అందదని బ్యారేజీ అదికారులు ఈఈ అనిల్,డిఈ సురేందర్, ఎఇ నవిన్ కుమార్లను నిలదీశారు.సైడ్ వాల్ నిర్మాణం ఆపాలని కోరారు.

**జిల్లా అధికారుల సమక్షంలో వినతి పత్రం...**

సదరు మాట్ బ్యారేజ్ క్రింద జగిత్యాల కు నిరు వచ్చే గోదవరి నది పాయ ప్రాంతంలో సెడ్ వాలు నిర్మాణ చేయ్యద్దని కోరుతూ ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్,ఎఇ కవిత, ఎస్ ఐ నవిన్‌కుమార్ సమక్షంలో ఇబ్రహింపట్నం,మల్లపుర్ మండలం లోని 9 గ్రామలకు 6 వేల.ఎకరాల కం సాగునీటి సమస్య తలత్తకుండా చుడాలని కోరుతూ సదర్ మాట్ అదికారులకు అయకట్టు రైతులు, ప్రజా ప్రతినిధులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

**1959లో గంగనాల ప్రాజెక్టు....**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గోదావరి నదిపై అప్పటి మంత్రి జువాడి నర్సింగరావు ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి, యామాపూర్, పకిర్ కొండాపూర్ మల్లాపూర్ మండలంలోని నడికుట, మొగిలిపేట్ ,ఓబులాపూర్ ,దామరాసుపల్లి సంఘం శ్రీరాంపూర్, వాలోగొండ 9 గ్రామాలు 4వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయించి ఖరీఫ్, రబీ రెండు పంటలు ఆయకట్టు కింద నీరందుతోంది.

**సదర్ మార్ట్ బ్యారేజ్ నిర్మాణంతో గంగనాలకు అన్యాయం...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మల్ - జగిత్యాలలలోని జిల్లాల రైతులకు సాగునీరు అందించాలని లక్ష్యంతో పున్ కల్-మూలరాంపూర్ గ్రామాల మధ్య ఉన్న గోదావరి నదిపై 55 గేట్లతో సదర్ మార్ట్ బ్యారేజ్ నిర్మాణం పూర్తి చేసింది. దిగవాన ఉన్న గంగనాల అయకట్టుకు రెండు పంటలకు నీరందేందుకు అప్పట్లో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక తూమును ఏర్పాటు చేసి నీరు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నమ్మబలికి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసినట్లు ఆయకట్టు రైతులు వాపోతున్నారు.

# సర్పంచ్ పిల్లలను... సర్కారు బడికి పంపడం బేష్

**-రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు**



**చురకలు విలేకరి, రాయికల్, జూలై 2:** ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు కుర్మ పల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల మల్లేశం,ఉప సర్పంచ్ పుల్ల లత-మల్లేష్ తన పిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం బేష్ అని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు.గురువారం రాయికల్ మండలం కుర్మ పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 30 మంది విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.సర్పంచ్ 30 మంది పిల్లలకి పలకలు,నోట్ బుక్స్,పెన్సిల్ ప్యాకెట్స్,రబ్బర్లు,చాక్ మర్,బలపల ప్యాకెట్స్ ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ దయ్యాల కొమురవ్వ,ప్రధానోపాధ్యాయులు ఎలిగట్టటి రాజకిశోర్, ఉపాధ్యాయురాలు వొడ్నల ప్రియాంక, దయ్యాల మంజుల,పుల్ల మానస,పుల్ల తిరుమల,పుల్ల గంగరాజు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం




**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూలై 2 :** కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశు భ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,విద్యార్థులు పాల్గొని కళాశాలలోని అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను శుభ్రపర్చారు.కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,పి.గోపాల్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.భాస్కర్,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి,మల్యాల,జూలై 2 :** మల్యాల మండలంలోని బల్వంతాపూర్ గ్రామంలో జోగు అనిల్కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి కాగా గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ తైదల కరుణ, ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి, దారం ఆదిరెడ్డి, దొమ్మటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూలై 2 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని గత ఐదేళ్లుగా కొనసాగుతున్న ముత్యం శంకర్ వైష్ణవి సూపర్ మార్కెట్ నూతన భవనంలోకి మార్చగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రారంభించారు. సిటీ తరహాలో కస్టమర్లకు కొత్త ప్రోడక్ట్స్ ను నిత్యవసర సరుకులను ఏ విధంగా అందిస్తున్నారో సరుకులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాజానర్సింగరావు, గుర్రం నర్సయ్య, గుర్రం అనిల్ గౌడ్, నాగ భూషణ్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, అనుమల్ల అజయ్ రెడ్డి, కడారి మల్లేశం, అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

**చురకలు విలేఖరి వీణవంక జూలై 02 :** వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి ఇసుక క్వారీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గురువారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలతో పాటు ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకొని,వారిపై చట్టపరమైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని,వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

**-నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 02 :** ఎల్లారెడ్డిపేట: భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు (BLA\T) కీలక పాత్ర పోషించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా BRS పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహించిన BLA అవగాహన సదస్సు కు నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తోట ఆగన్న మాట్లాడుతూ,ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి BLA బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, అనర్హుల పేర్లు చేరకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన అభ్యంతరాలు, దరఖాస్తులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సమర్పించాలని కోరారు. నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే బాధ్యత అందరిదని అన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న SIR కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని దీూాలకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఆర్పీ ఇవ్వడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం దారుణం

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 2 :** సింగరేణి కంపెనీ ఆర్జీ-3 ప్రాంతంలో నాలుగో రోజు కొనసాగు తున్న సీఎంఓ అధికారుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి వెలుగులు పంచే బొగ్గును ఉత్పత్తి చేసే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులకు రావాల్సిన పీఆర్పీని సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగుల సంక్షేమం గురించి గొప్పలు చెప్పిన ప్రభుత్వాలు, ఇప్పుడు వారి న్యాయమైన హక్కుల విషయంలో మౌనం వహించడం సిగ్గుచేటని విమర్శించారు. సింగరేణి లాభాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వాలు వాటాలు తీసుకోవడంలో ముందుంటా యని,కానీ అదే సంస్థ అభివృద్ధికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులకు రావాల్సిన పీఆర్పీ చెల్లించే విషయంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించడం దుర్మార్గమైన వైఖరని మండిపడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ కుండా కాలయాపన చేయడం వల్ల వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నారని, అధికారులను నిరసనలకు దిగే పరిస్థితి తీసుకు రావడం ప్రభుత్వాల వైఫల్యమని అన్నారు. శ్రమించే ఉద్యోగులను గౌరవించని ప్రభుత్వం అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కోల్పోతుందని వ్యాఖ్యానించారు. సింగరేణి అధికారులు అడుగుతున్నది ఎలాంటి ప్రత్యేక వరం కాదని, వారికి రావాల్సిన చట్టబద్ధమైన, న్యాయమైన హక్కేనని స్పష్టం చేశారు. వెంటనే అధికారులతో చర్చలు జరిపి పీఆర్పీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అధికారులకు న్యాయం జరిగేలా బీజేపీ తరఫున అన్ని విధాలా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి అధికారుల న్యాయ మైన పోరాటానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చల్ల నారాయణరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎంపిటిసిల పోరం జిల్లా అధ్యక్షుడు మాజీ మొలుమూరి శ్రీనివాస్ దంతుల సురేష్ ఎండి జానీ పరశీ కుష శ్రీనివాస్ చారి ఆర్జి త్రీ సీఎం ల అధ్యక్షులు కోల శ్రీనివాస్ ఎస్టేట్ అధికారి ఐలయ్య సివిల్ డివైజయం రాజేందర్ కుమార్ శ్రీహర్ష ప్రీతి అధిక సంఖ్యలో అధికారులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 02 :** గత సంవత్సరం సంభవించిన గోదావరి వరదల కారణంగా ముంపునకు గురైన దస్తూరాబాద్ మండలంలోని గోడ్‌సిరియల్ గ్రామాన్ని జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఈరోజు సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ గ్రామ పెద్దలతో మాట్లాడి గత ఏడాది గోదావరి వరదల సమయంలో ఎదురైన ఇబ్బందులు, నష్టాలు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. భవిష్యత్తులో భారీ వర్షాలు, గోదావరి వరదలు సంభవించే అవకాశాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత పోలీసు, రెవెన్యూ అధికారులకు సూచించారు. వరదల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే సిద్ధంగా ఉంచాలని, ప్రమాదకర ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ.జానకి షర్మిలతో పాటు డీఎస్పీ శ్రీనివాస్, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్, దస్తూరాబాద్ ఎస్ఐ, ఇతర పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## డాక్టర్ పెంచలయ్యకు పదవి విరమణ వేడుకలు

**-వేడుకలకు హాజరైన ఐఎంఏ అసోసియేషన్ డాక్టర్స్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 02 :** జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి.సత్యనారాయణ స్వామి,మేనేజింగ్ డైరెక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ పెంచలయ్యకు ఘనంగా పదవి విరమణ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యులు మాట్లాడుతూ....జిల్లాలో సర్జన్‌గా ఒకే ఒక్క రోజు 18 ఆపరేషన్లు ఘనత ఉందని,రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ,రెండు నియోజకవర్గాల్లో దాదాపు 80వేల ఆపరేషన్లు చేసి,పేద,మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందించినటువంటి గొప్ప వైద్యులుగా గుర్తింపు పొందిన సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య వైద్య సేవలు మరువలేవని వారు ఈ సందర్భంగా గుర్తించారు. అనంతరం జిల్లా అసోసియేషన్ వైద్యులు అందరూ కలిసి డాక్టర్స్ డే వేడుకలు అశ్విని హాస్పిటల్లో జరుపుకోవడం సంతోషంగా ఉందని ఐఎంఏ అసోసియేషన్ సభ్యురాలు శోభారాణి అన్నారు. పిలవగానే విచ్చేసినటువంటి ఐఎంఏ అసోసియేషన్ వైద్యులందరికీ అశ్విని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి.సత్యనారాయణ స్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మంథని గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం వెలికితీత



**చురకలు ప్రతినిధి,మంథని, జూలై 2 :** మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీకి చెందిన కొమురయ్య గోదావరి నదిలో స్నానం చేస్తూ గల్లంతైన ఘటన విషాదాంతమైంది. దాదాపు 20 గంటలపాటు సాగిన గాలింపు అనంతరం గజ ఈతగాళ్లు ఆయన మృతదేహాన్ని వెలికితీశారు. వివరాల్లోకి వెళ్తే, బుధవారం కొమురయ్య గోదావరిలో స్నానం చేసేందుకు నీటిలోకి దిగగా, నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న మంథని పోలీసులు తొలుత అగ్నిమాపక శాఖ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో బెస్తపల్లి గ్రామానికి చెందిన గజ ఈతగాళ్ల బృందాన్ని అప్రమత్తం చేశారు. మంథని పోలీస్ స్టేషన్ ఎస్సై సమాచారంతో స్పందించిన బెస్తపల్లి సర్పంచ్ అరిపల్లి శ్రీనివాస్ గంగపుత్ర ఆధ్వర్యంలోని గజ ఈతగాళ్ల బృందం వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గోదావరిలో తీవ్రంగా గాలింపు చేపట్టింది. దాదాపు 20 గంటలపాటు నిరంతర శ్రమ అనంతరం కొమురయ్య మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు. ఈ గాలింపు కార్యక్రమంలో అరిపల్లి శ్రీనివాస్,బోరె పోచమల్లయ్య,మెడి పోచయ్య,ఉట్నూరి లింగయ్య, మెడి నర్సయ్య, కునారపు వెంకటేష్,తోకల రాజయ్య,మండి సతీష్, బోరె లక్ష్మన్ , ధర్మాజీ లింగయ్య, గుమ్ముల రాజేశం పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 2 :** ధర్మపురి పట్టణంలోని హనుమాన్ వాడలో తాళం వేసిన ఇంట్లో ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి చోరీ చేశారు. పట్టణంలోని హనుమాన వాడకు చెందిన రాపర్తి నారాయణ కుటుంబ సభ్యులు భార్య ముగ్గురు కూతుర్లు ఇంటి కింది అంతస్తులో తాళం వేసి పై అంతస్తులో నిద్రిస్తుండగా తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలోని 2తులాల బంగారం చైన్,10తులాల వెండి,రూ.10000 నగదు,6వేల విలువగల టైటాన్వాచ్ లు దొంగిలించుకుని వెళ్లారు. సంఘటన స్థలాన్ని ధర్మపురి ఎస్సై జి.మహేష్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బాసర ఆలయ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జులై, 02 :** బాసర ఆలయంలో జరిగిన దొంగతనం కేసును నిర్మల్ జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు.ఇద్దరు అంతర్‌జిల్లా దొంగలు,దొంగిలించిన సొత్తును స్వీకరించిన మరో వ్యక్తి అరెస్ట్ - సుమారు 1.48 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు.నేరం జరిగిన వెంటనే ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నాందేడ్,ధర్మాబాద్,నిజామాబాద్, కామారెడ్డి,ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.బాసర పోలీస్ స్టేషన్, సీసీఎస్ సిబ్బంది సమన్వయంతో సాంకేతిక ఆధారాలు,విశ్వసనీయ సమాచారం ఆధారంగా చాకచక్యంగా దర్యాప్తు నిర్వహించి,బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని అమ్మవారి వెండి కిరీటం, హుండీని దొంగిలించిన ఇద్దరు అంతర్‌జిల్లా




దొంగలను, దొంగిలించిన సొత్తును స్వీకరించిన మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు.గత నెల జూన్ 22వ తేదీన గుంటూరు జిల్లాకు చెందిన పల్లపు ఏడుకొండలు, నిజామాబాద్ జిల్లాకు చెందిన గైని కిరణ్ అలియాస్ రామకృష్ణ గోడదూకి ఆలయంలోకి చొరబడి గేటు తాళాలు పగులగొట్టి అమ్మవారి వెండి కిరీటం,హుండీని దొంగలించరు. అనంతరం హుండీలోని సుమారు రూ.16,000 నగదును తీసుకొని, వెండి కిరీటాన్ని రెండు భాగాలుగా విడదీసి అమ్మవారి ఆలయశీ వెనకాల వ్యాస గుహ దగ్గర ఉన్న గుట్టల పై నుండి పరారయ్యారు.మామూలు భక్తుల లాగా రైల్వేస్టేషన్ను చేరుకుని అక్కడ నుండి వెళ్లిపోయారు. దొంగిలించిన వెండి కిరీటాన్ని విక్రయించేందుకు నిజామాబాద్‌కు చెందిన కోడామ ఆనంద్ సహకారంతో మహారాష్ట్రలోని నాందేడ్‌కు తీసుకెళ్తుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు 02-07-2026న కాచిగూడ-నాగర్సోల్ రైలులో ప్రయాణిస్తున్న ముగ్గురిని బాసర రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు ఎక్కువగా రైల్వే సౌకర్యంగల ప్రాంతాల్లోని ఆలయాలు గుర్తించి దొంగతనాలుచేస్తున్నారు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు**

1 కిలో 220 గ్రాముల వెండి కిరీటం, 260 గ్రాముల వెండి పట్టీ, ఒక స్మార్ట్ మొబైల్ ఫోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన ముధోల్ సీఐ రవీందర్ నాయక్, బాసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. దీపక్, నిర్మల్ టౌన్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ ఖాలీద్, పోలీస్ కానిస్టేబుళ్లు భీమేష్, మోహన్, నరేందర్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ జగన్ సింగ్, పోలీస్ కానిస్టేబుల్ తిరుపతి, హోంగార్డ్ సతీష్‌లను జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి : ఎస్పీ జానకి షర్మిల

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జులై, 02 :** వార్షిక తనిఖీల్లో భాగంగా నిర్మల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జానకి షర్మిల గురువారం దస్తూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ నిర్వహణ, శాంతిభద్రతలు,నేరాల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ,పెండింగ్ కేసుల పురోగతి,కమ్యూనిటీ పోలీసింగ్ అమలు తీరు,పోలీసు సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీకి పోలీస్ స్టేషన్ అధికారులు పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీసు సిబ్బంది సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.స్టేషన్ ఆవరణ,మాల్ఖానా,ఆయుధాగారం, పోలీసు వాహనాలు,సీసీ కెమెరాల పనితీరు,స్టేషన్ రికార్డులు, సర్వీస్ రికార్డులు,బీట్ వ్యవస్థ, రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లు,పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు బలమైన పునాదని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి




సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పారదర్శకత,నిజాయితీ, జవాబుదారీతనంతో విధులు నిర్వహించి ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నిరంతరం నిఘా కొనసాగించాలని, గంజాయి,గుడుంబా,ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నాణ్యమైన దర్యాప్తు చేపట్టి న్యాయస్థానాల్లో శిక్షల శాతం పెరిగేలా పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది బాగోగులు,సంక్షేమం, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.పోలీసు సిబ్బంది ఆరోగ్యం,సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.అలాగే గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో గ్రామీణ పోలీస్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ,గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని,గ్రామ ప్రజలతో నిరంతరం సమన్వయం కలిగి పనిచేస్తూ అనుమానాస్పద వ్యక్తులు,అసాంఘిక కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి పోలీసు అధికారులకు అందించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేలా విధులు నిర్వహించాలని సూచించారు.అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ 5S విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, సమయ పాలన, సేవాభావంతో విధులు నిర్వహించి శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. డయల్-100కు వచ్చే ప్రతి కాల్‌పై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర సేవలు అందించాలని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్, దస్తూరాబాద్ ఎస్సై మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దిపేట డీసీసీలో బెజ్జంకి నేతలకు చోటు

## -అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 02 :** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో బెజ్జంకి మండలానికి సముచిత ప్రాధాన్యం లభించింది. ప్రకటించిన జిల్లా కార్యవర్గంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా డా. పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిట్టి







రాజు, జిల్లా కార్యదర్శిగా అక్కరవేణి పోచయ్య, జిల్లా కార్యనిర్వాహక సభ్యుడిగా శీలం నర్సయ్య నియమితులయ్యారు.జిల్లా కమిటీలో స్థానం పొందిన నాయకులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ



సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ హృదయ పూర్వకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీలో బెజ్జంకి మండల నాయకత్వానికి ప్రాధాన్యం కల్పించిన పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేచే ప్రశంస



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జులై 2 :** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారు, దేవి లక్ష్మీ నరసయ్య,న్యాయవాది వరలక్ష్మి శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ట్రైనర్లను అభినందించారు. వారి సేవా భావం,నిబద్ధత,కృషిని ప్రశంసిస్తూ ...మీలాంటి శిక్షకులు నవభారత నిర్మాణానికి యువత సన్మార్గంలో నడవడానికి సూచనలు సలహాలు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ శిక్షణ ఇవ్వాలని రైజింగ్ రామగుండంకు మీలాంటి వాళ్లు అవసరమని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని అన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ పైన చెలరేగిన మంటలు

### -భయాందోళనలు వ్యక్తం చేసిన గ్రామస్తులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జులై 02 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పురం కొత్త గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుకాల గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద బ్రేకర్ సరిగా పడక పైన పత్తులలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో గ్రామస్తులు భయాందోళనలోనలు వ్యక్తం చేశారు.అర్ధరాత్రి నుండి గ్రామంలో పలుచోట్ల కరెంటు స్తంభించినప్పటికి స్థానిక విద్యుత్ సిబ్బంది పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఏఈ రాకెష్‌రెడ్డి వివరణఅల్మాస్పూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది తమ సిబ్బందికి తెలీయకుండా వీధిలైట్ల మరమ్మతుల కోసం ట్రాన్స్ఫార్మర్ ఆపరేట్ చేశారని పని అయ్యాక వాళ్ళు స్విచ్ సరిగా క్లోజ్ చేయలేదని దీంతో బుధవారం రాత్రి 3ఫేస్ సప్లై రాగానే సరిగా పత్తులలో క్లోజ్ కానీ భాగంలో మంటలు వచ్చాయని ఏఈ రాకేష్ రెడ్డి వివరణ ఇచ్చారు.

## హుజురాబాద్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

### -ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జులై 2 :** హుజురాబాద్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హుజూరాబాద్ మండల పరిషత్తు కార్యాలయంలో




కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజురాబాద్ ప్రజలకు తాను ఎప్పుడూ రుణపడి ఉంటానని, వారి సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. ఆపదలో ఉన్న వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, తనకు రాజకీయ బిక్ష పెట్టింది హుజురాబాద్ ప్రజలేనని ఉద్వేగంగా అన్నారు. హుజురాబాద్ ప్రజల కష్ట సుఖాలు సమస్యలు తనకు తెలుసునని, వాటి పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా పోరాడుతున్నానని, ఇప్పటికే ముఖ్యమైన సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇది అధికార సమావేశమైనప్పటికీ.. కొన్ని విషయాలు చెప్పక తప్పదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే అభివృద్ధిని పరుగులు పెట్టించి ఉండేవాడినని అన్నారు. కానీ ఎన్నో కేసులు పెట్టినప్పటికీ ఎదుర్కొని హుజురాబాద్ అభివృద్ధిని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ ఆర్ సుహాసిని, తాసిల్దార్ నరేందర్, ఆయా పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**-గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి**

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత**



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూలై 2 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధికారులను ఆదేశించారు. గురువారం కొడిమ్యాల మండలం శనివారం పేట గ్రామంలో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా కొడిమ్యాల మండలంలోని శనివారం పేట గ్రామంలో భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహన సదస్సు ( గ్రామ సభ) నిర్వహించారు. భూమి రీ- సర్వే చేయడంలో చట్టం పరిధిలో ఉన్న సర్వే అండ్ బౌండ్రీ యాక్ట్ 1923, సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విధానాల గురించి గ్రామ సభలో గ్రామ రైతులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, భూమి కొలతల ఏ. డి కిషన్ ప్రసాద్, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత సిబ్బంది, బీఎల??వలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదవాలి... ఫలితాలు సాధించాలి



**చురకలు విలేకరి, రాయికల్, జూలై 2 :**

విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.గురువారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు తాలూకా శ్రీరామ్, గుమ్మడి అక్షర ప్రతిష్ఠాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించగా గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులను శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృథా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాల న్నారు.విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు.ఉత్తమ మార్కులు,బాసర ట్రిబుల్ ఐటీలో సీట్లు వచ్చేలా విద్య బోధన చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు మ్యాకల రమేష్, మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,ఆదెపు రాం ప్రసాద్,పులి రమేష్, సాంబారు శ్రీనివాస్,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్,మల్లేశం, నాగరాజు, పద్మజ, తిరుమల,గంగాధర్, సత్యనారాయణ, శివానందం,యాస్మిన్ ఫాతిమా,శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సేవలో కొత్త చరిత్ర సృష్టించిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ

**-సభ్యుల సహకారంతో ఒకే రోజు 101 సేవా కార్యక్రమాలు**

**-క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 2 :** నూతన లయోనిస్టిక్ సంవత్సరం ప్రారంభం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో,జిల్లా గవర్నర్ లయన్ మోర భద్రేశం గారి పిలుపు మేరకు ఒకే రోజు 101వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భం గా వెల్ఫేర్ ఆఫీసర్ తుల ప్రీతి, కల్వచర్ల గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బుర్ర భూమయ్య, బేగంపేట గ్రామానికి చెందిన గుండా సరిత లయన్స్ క్లబ్ సభ్యత్వాన్ని స్వీకరించగా,వారికి డా. శరణ్య యాదవ్ ఇంటర్నేషనల్ సభ్యత్వ సర్టిఫికెట్లు మరియు లయన్స్ క్లబ్ పిన్‌లను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమాల్లో భాగంగా నిత్యా వసర సరుకుల పంపిణీ, పోషకాహార పంపిణీ,ప్రముఖుల సన్మానం, నిరుపేదలకు బీమా సదుపాయం కల్పించడం, మొక్కలు నాటడం,ప్లాస్టిక్ నిర్మూలన కోసం క్లాత్ మరియు పేపర్ బ్యాగుల పంపిణీ, పుస్తకాల పంపిణీ, మొక్కల పంపిణీ, డయాబెటిస్ వైద్య శిబిరాలు, నేత్రదాన అవగాహన, హెల్మెట్ అవగాహన, చైల్డ్ క్యాన్సర్ అవగాహన,పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు తదితర 101 సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా పన్నూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.25వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను దాతలు కూన్‌సోత్ లలిత కృష్ణ,మద్రి సుధారాజు గారి సహకారంతో ఏర్పాటు చేయడం విశేషం.ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, "సేవే లయన్స్ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యం.సమాజం లోని ప్రతి వర్గానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం మా బాధ్యతగా భావిస్తున్నాం.సభ్యులందరి సహకారం,దాతల ప్రోత్సాహంతో ఒకే రోజు 101సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది.రాబోయే రోజుల్లో కూడా విద్య,ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ,పేదల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజ అభివృద్ధికి మా వంతు కృషి కొనసాగిస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కాటం సత్యం, కోశాధికారి సురేష్ బాబు, ఉపాధ్యక్షులు బుచ్చన్న పటేల్, డిస్ట్రిక్ట్ కమిటీ చైర్పర్సన్ మేకల మారుతి యాదవ్, వివిధ కమిటీల చైర్పర్సన్లు గంట వెంకటరమణారెడ్డి, మెలుమూరి శ్రీనివాస్,గుండ శ్రీనివాస్, మాచర్ల లావణ్య,పట్నం వసుంధర, లక్ష్మీనారాయణ,మద్రి శరణ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల కేసుల్లో నోటీసులు

**చురకలు విలేకరి,జగిత్యాల,జూలై 2 :** వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వివిధ రకాల వేధింపులకు గురిచేస్తున్న కొడుకులు, కోడళ్ళకు, వారసులకు జగిత్యాల డివిజన్ ఆర్డీవో వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద నోటీసులు జారీ చేసినట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు. ధర్మపురి మండల కేంద్రానికి చెందిన చుక్క రమ, ఇదే మండలం పెద్ద నక్కలపేట కు చెందిన గూడూరి లచ్చవ్వ, రాయికల్ మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ అలీం,ఇదే మండలం కొండాపూర్ గ్రామాని కి చెందిన బియ్యని రాజి రెడ్డి,చింత లూర్ గ్రామానికి చెందిన అనుపురం నాగయ్య,జగిత్యాల మండలం దరూర్ గ్రామానికి చెందిన ఆకుల భూమక్కలకు సంబందించిన కొడుకులు, కోడళ్ళకు, కూతురులకు, వారసులకు ఈ నెల జులై 4 వ తేదీ శనివారం జగిత్యాల డివిజన్ ఆర్డీ వో కార్యాలయం లోని వయో వృద్ధుల సంరక్షణ చట్టం ట్రిబ్యునల్ కోర్టులో హాజరు కావాలని ట్రిబ్యునల్ చైర్మన్ అయిన రెవెన్యూ డివిజనల్ అధికారి పి. మధు సూదన్ నోటీసులు జారీ చేసినట్లు హరి అశోక్ కుమార్ వృద్ధ తల్లిదండ్రుల సమాచారం కోసం తెలిపారు.

## జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలి

**-చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై 2 :** కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన "గో టు విలేజ్--40 డేస్" కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో సంస్థను బలోపేతం చేయాలని, ప్రతి మాదిగ యువకుడు ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో బరకుంట్ల పురుషోత్తం, చెప్యాల భూమయ్యతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్, హరీష్ రావు సవాల్ స్వీకరిస్తే..మీరు తోక ముడుస్తారా?

**-హరీష్ రావు అరెస్టు గర్హనీయం**

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 2 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందన్న ఆరోపణలపై, గురుకుల పాఠశాలల్లో 2 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్న ఆరోపణలపై సవాల్ ను స్వీకరించి నిరూపించేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి, శాసనసభ పక్ష ఉప నేత హరీష్ రావు సిద్ధం కాగా.. మంత్రులు సవాల్ చేసి అందుకు సిద్ధం కాకపోవడం దారుణమని, రాష్ట్ర ప్రజల దీన్ని గమనిస్తున్నారని, ఓటమిని వారు పరోక్షంగా ఒప్పుకున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ అప్పు పై బహిరంగ సవాల్ చేసి, కేటీఆర్ సవాలును స్వీకరించి తెలంగాణ భవన్లో మంత్రికి కుర్చీ వేసి.. తాను ఎంతసేపు చూసినా రాలేదని తోక ముడిచారని విమర్శించారు. అలాగే మంత్రులు పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ కుమార్ కూడా గురుకుల పాఠశాలల్లో అవినీతిపై మంత్రి హరీష్ రావు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వీకరించి వెళ్లబోతే అడ్డుకున్నారని అన్నారు. వారి సవరణ స్వీకరించిన కేటీఆర్ హరీష్ రావు లను ఎందుకు కలవలేదని ప్రశ్నించారు. కేటీఆర్ హరీష్ రావు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే రాలేదని అన్నారు. మంత్రి హరీష్ రావును పోలీసులతో అరెస్టు చేయించడం దారుణం అన్నారు. ఈ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడుతోందని తద్వారా స్పష్టమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, గందే శ్రీనివాస్, ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, కన్నూరు సత్యనారాయణ రావు తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు

# ప్రభుత్వ హామీని నెరవేర్చాలని వెళితే అరెస్టులు

**-టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మజీద్ సీనియర్ నాయకులు వరద సతీష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 02 :** తెలంగాణ ఉద్యమకారుల కు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవితక్క హైదరాబాదులో ఆందోళనకు వెళ్తున్న సందర్భంగా కవితక్కను టీఆర్ఎస్ పార్టీ శ్రేణులను గురువారం పోలీసులు అక్రమ అరెస్టులు చేశారని టీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మజీద్ పేర్కొన్నారు. ఉద్యమకారులకు భూ పంపిణీ చేయాలని భూపోరాటం చేస్తుండగా పోలీసులు కవితక్కను బొల్లారం పోలీస్ స్టేషన్కు తరలించారు అక్కడికి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మజీద్ నాయకులు కదిరే భాస్కర్ గౌడ్,మార్వాడి దేవరాజు, ఓర్సు అశోక్,వేములవాడ తోట కనకయ్య, సయ్యద్ జావిద్, సిద్దు కవితక్కను బొల్లారం పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసి నిర్బంధంలో ఉంచారు. టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోలీస్ స్టేషన్ ఆవరణలో కవితక్కను వెంట ఉన్న కార్యాలయ వ్యక్తిగత సిబ్బంది పోలీస్‌స్టేషన్ ఆవరణ లోనే అక్కను విడుదల చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ రక్షణ సేన జిల్లా సీనియర్ నాయకులు వర్ధ సతీష్ కుమార్ తో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి 50మంది తెలంగాణ రక్షణసేన నాయకులు ఆందోళనకు దిగారు. తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు మజీద్ సీనియర్ నాయకులు వరద సతీష్‌కుమార్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినటువంటి తెలంగాణ ఉద్యమ కారులకు రావాల్సిన న్యాయమైన పోరాటం భూ పంపిణీ ప్రభుత్వం అడ్డుకోవడం ఇది చాలా సిగ్గుచేటు ఆరు హామీల్లో ఉద్యమకాలకు 250గజాల స్థలంతో పాటు హెల్త్ కార్డులు నెలకు 25వేలపెన్షన్ ఉద్యమకాలకు ఉద్యోగాలు ఇస్తానన్నహామీలు నువ్వు మరిచినందుకు తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ ప్రజలను మోసం చేశావని ఆరోపించారు. పోలీసుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అరెస్టు అయిన వారిలో పూసల వినయ్,కూర సురేష్, ఎడ్ల రమేష్ నూనె మల్లేష్ యాదవ్, సంతోష్ లు ఉన్నారు.

# ఘనంగా హజ్రత్ షేర్ అలిబాబా 63వ ఉర్సు ఉత్సవాలు

**-ఘనంగా సందల్ మహోత్సవం సందల్,చాదర్ సమర్పించిన దివంగత హాజీరాబి వారసులు**


**-దర్గాను సందర్శించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, తిమ్మాపూర్, జూలై 02 :** అలుగునూర్ పరిధిలోని కరీంనగర్ శివారు కేబుల్ బ్రిడ్జి పక్కనే గల హజరత్ షేర్ అలీ బాబా రహ్మేతుల్లా అలైహి 63వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నగరంలో షాసాహబ్ మొహాళ్ల నుండి స్థానిక ముస్లింలు, దర్గాహ్ వ్యవస్థాపకురాలు దివంగత హజ్రత్ హాజీరాబి, కుమారుడు హసన్ వారసుడైన అబ్దుల్ వసీం బారీ, ఫైజ్ ఖాన్ ఆధ్వర్యంలో ర్యాలీగా సందల్ గ్రంథ లేపనంతో పాటు ప్రత్యేక చాదర్ ను తీసుకెళ్లి హజ్రత్ షేర్ అలిబాబా రహ్మేతుల్లా అలైహి సమాధికి సందల్ పూసి, చాదర్ సమర్పించారు. అనంతరం కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం దర్గాను సందర్శించారు. సీపీ తో పాటు ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మౌలాన అలీముద్దీన్ నిజామి, జామ మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ రియజోద్దీన్ ఖాద్రి, మౌలాన ఖయుమ్ జియాయి, సర్వే డిపార్ట్మెంట్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ మొయిజ్, ఫహీం, వాజిద్, యూసుఫ్, ఉమర్, అమాన్, జమాల్, అర్మాన్, ఉస్మాన్, అలీం, ఫైజ్ లు దువా చేశారు. సయ్యద్ జకీయుద్దీన్ నదీమ్, సయ్యద్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో బిర్యానీతో 2000 మంది ఉర్సుకు వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు. కరీంనగర్, మానకొండూర్, నుస్తులపూర్, ఎల్ఎండి కాలనీ, చింతకుంట ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు దర్గాహ్ ఉర్సు ఉత్సవాలకు పోటెత్తారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం కు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు తిమ్మాపూర్ సిఐ బొల్లం రమేశ్ కు, తిమ్మాపూర్ ఎస్సై అన్వర్ లకు దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. తిమ్మాపూర్ పోలీసులు, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# రైతుబంధు బకాయిలు చెల్లించాలి

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 2 :** రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, రూ.1,13,000కోట్ల రైతుబంధు బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మోసపూరిత హామీలు రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురి చేశాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులకు ఇప్పటికీ రూ.1,13,000 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. మూడు విడతల రైతు బంధు బకాయిలు -- రూ.30,000 కోట్లు బాకీ ఉందని, కౌలు రైతులకు రైతు బంధు హామీ మేరకు -- రూ.22,500 కోట్లు బాకీ ప్రభుత్వం పడిందని రుణమాఫీ 49,500 కోట్లు ఉండగా.. కేవలం 20 వేల కోట్లు మాత్రమే చేసారని ఆరోపించారు. ఇంకా పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడంతో రూ.29,500 కోట్లు బాకీ ఉందని, రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందించకపోవడంతో-రూ.15 వేల కోట్లు బాకీ పడ్డారని,క్వింటాల్‌కు రూ.500బోనస్ ఇవ్వకపోవడంతో-రూ.16వేలకోట్లు రైతన్నలకు చెల్లించాల్సి ఉందని,అన్నీ కలిపి రైతులకు రావాల్సిన మొత్తం రూ.1,30,000కోట్లు ప్రభుత్వం బాకీ ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే,ముందుగా ఈ బకాయిలన్నింటినీ రైతుల ఖాతాల్లో జమ చేయాలని, ఆ తర్వాతే విజయోత్సవాలు చేసుకోవాలని సూచించారు. హామీలు అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను తెలంగాణ రైతాంగం గమనిస్తోందని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి




**-కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ**

**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 2 :** మొక్కలు నాటి సంరక్షించాలని జగిత్యాల ప్రభుత్వ మహిళడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ తెలిపారు. గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా భావి తరాలకు కాలుష్యరహితమైన, ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సంగీతా రాణి,శ్రీలత, సుజాత, ప్రొఫెసర్ వరప్రసాద్‌తో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు చేయాలి



**-మజీద్ టర్నింగ్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**-అధికారులతో సమీక్ష నిర్వహించి పనులు వేగవంతం చేయాలని ఆదేశం**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 2 :** రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం మజీద్ టర్నింగ్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, ప్రజలకు కల్పిస్తున్న ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగితెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, మజీద్ టర్నింగ్ ప్రాంతం రామగుండంలోని అత్యంత రద్దీ కూడళ్లలో ఒకటని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రోడ్డు పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రజలు సురక్షితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు తగ్గేలా పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ, అధికారులు, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.